కర్నూలు । నంద్యాల
వార్త
19 ఏప్రిల్ 2026 ఆదివారం పేజీలు

ఎస్సార్ బీసీ కాలనీలో ఇళ్ల స్థలాల పరిశీలన

: ఈద్గా తొలగింపుపై ముస్లిం పెద్దలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చర్చలు

బనగానపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని ఎస్సార్ బీసీ కాలనీలో ఇళ్ల పట్టాల పంపిణీ కోసం గుర్తించిన భూములను ఆర్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. బనగానపల్లె నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టిన అధికారులు, అభివృద్ధికి అడ్డుగా ఉన్న ఈద్గాను తొలగించారు. తొలగించిన ప్రాంతాన్ని మంత్రి ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. బనగానపల్లెలో సుమారు 3,500 మంది అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నామని, సంబంధిత నిర్మాణానికి అధికారిక అనుమతులు లేకపోవడంతో ఈద్గాను తొలగించాల్సి వచ్చిందని వివరించారు. ముస్లిం మత పెద్దలకు హామీ ఇస్తూ, మరో అనువైన స్థలంలో అన్ని సౌకర్యాలతో కొత్త ఈద్గాను నిర్మిస్తామని, 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానికంగా మంచినీటి సదుపాయం కల్పించాలని కోరగా, అది కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంజహళ్లి చెరువులో.. నల్లమట్టి దోపిడి..!

- అధికార పార్టీ నేతల కనుసన్నలలో నల్లమట్టి మాఫియా
- 30టిప్పర్లతో రాత్రి పగలు నల్లమట్టి దోపిడి
- టిప్పలర్లను అడ్డుకున్న గంజహళ్లి గ్రామస్థులు

గోనెగండ్ల, ఏప్రిల్, 18, ప్రభాతవార్త : మండలంలోని గంజహళ్లి గ్రామంలోని ఊరు చెరువులోని నల్లమట్టిని అక్రమంగా తవ్వి అమ్మకాలు జరుపుకు రోజుకు లక్షలాది రూపాయలు అక్రమార్జన చేస్తున్నారు. వారం రోజులలో అన్ని ఖర్చులో పోయి ఆపార్టీనేత దాదాపు రూ.50లక్షలు కూడబెటాడంటే ఎంత మేర లాభం ఉందో అర్థం చేసుకోవాలి. కొందరు అధికారులు తెలిపినప్పటికి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో చెరువు మొత్తం గుంతల మయంగా మారిపోయింది. నల్లమట్టికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఎమ్మిగనూరు చుట్టు పక్కల గ్రామాలలో నల్లమట్టితో ఇటుకల తయారీ చేస్తారు. ఇక్కడ ఇటుకల తయారీ కేంద్రాలు చాల ఉన్నాయి. దీంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. అయితే నల్లమట్టి దోచు కోవడంలో అధికారులు కూడా తమ వంతు సహాయ సహకాలు అందించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

- అనుమతి ఉన్నది కొంత తవ్వుకొన్నది మరెంతో :

గ ంజహళ్లి గ్రామంలో 369/2 అనే సర్వే నెంబరులో 71 ఎకరాలలో ఊరి చెరువు ఉంది. దీంతో నల్లమట్టి ఎక్కువగా ఉంది. ఈ మట్టిని ఇటుకల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో అధికార పార్టీ నాయకుల కన్ను ఈ చెరువు పై పడింది. ఇక మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం వారు వెంటనే వీరికి 1000క్యూబిక్ మీటర్లలో ఇటుక కోసం మట్టి ని తవ్వకునేందుకు అనుమతులు ఇచ్చారు. దీన్ని 10-4-2026 నుంచి 17-4-2026 వరకు అనుమతి ఇచ్చారు. దీంతో అధికార పార్టీ నేతలు ఇక 30 టిప్పర్లతో రాత్రి, పగలు అనే తేడా..

2లో

పునర్వికకు.. పునర్జన్మ..!

- దాతల దాతృత్వంతో రూ.16 కోట్ల ఇంజెక్షన్
- ప్రభుత్వం తరపున స్పందించిన మంత్రి నారా లోకేష్
- హైదరాబాద్ హాస్పిటల్ లో ఇంజక్షన్ ఇచ్చిన వైద్యులు
- కోలుకుంటున్న చిట్టితల్లి

• వివరాలు 2లో

ప్రపంచంలో స్వార్థం, ఈర్ష్యా, ద్వేషాలు నిండిపోయాయని భావిస్తున్న సమయంలో.. మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపించిన సఘటన ఇది. ఏడాదిలో వయసున్న చిన్నారికి భయంకరమైన రోగం.. కోట్లు ఖర్చు పెడితే గాని నయం కానీ వైనం.. కోటి రూపాయలు అంటేనే.. అమ్మో అని పేద కుటుంబం. అలాంటి కుటుంబంలో జన్మించిన చిన్నారి పునర్వికకు 16 కోట్ల రూపాయల విలువ చేసే ఇంజక్షన్ వేయించాల్సిన పరిస్థితి. ఆటపాటల సరదాలతో.. అలరించి సోషల్ మీడియా ఆ సమస్యను భుజానికి ఎత్తుకుంది. అంతే సోషల్ మీడియా వేదికగా ఎన్నో దయార్ధహృదయాలు స్పందించాయి.. సాయం చేశాయి.. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10 కోట్ల రూపాయలు అందించాయి. ప్రభుత్వం సైతం కదిలింది.. మంత్రి నారా లోకేష్ రూ.6 కోట్లు అందించడమే కాక.. తన వ్యక్తిగత సిబ్బందిని రంగంలోకి దింపి.. చికిత్స చేయించాడు.

కర్నూలు ఏప్రిల్ 18ప్రభాతవార్త : విదేశాల నుంచి కోట్ల రూపాయల విలువ చేసి ఇంజక్షన్ వచ్చింది. వైద్యులు చిన్నారికి అందించారు. పునర్వికకు పునర్జన్మ వచ్చింది. ఓ మంచి పని చేయడంలో స్పందించిన అన్ని మనసులు ఆనందంతో వికసించాయి. సమస్య ఎవరిదైనా.. ఎక్కడున్నా స్పందించే హృదయాలు ఉన్నాయని చాటి చెప్పాయి. ఏడాదిన్నర వయసు ఉన్న ఓ చిన్నారి ప్రాణం నిలిపేందుకు తెలుగు ప్రజలు చేసిన ప్రయత్నం ఫలించింది. కర్నూలు చిన్నారి పునర్విక మృత్యువును జయించింది. పునర్వికకు పునర్జన్మ లభించింది. చిన్నారి మోముపై మళ్లీ చిరునవ్వులు విరబూశాయి. తెలుగు ప్రజల గొప్ప మనసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సాయంతో చిన్నారి పునర్వికకు కావాల్సిన రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఆమెకు అందింది. అత్యంత అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్న పునర్వికను కాపాడేందుకు మంత్రి నారా లోకేష్ విదేశాల నుంచి ఈ ఇంజెక్షన్ తెప్పించారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లో ఉన్న రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెయిన్‌బో ఆస్పత్రి డాక్టర్లు విదేశాల నుంచి తెప్పించిన రూ. 16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ పునర్వికకు అందించారు. కర్నూలు జిల్లాలోని వెల్దుర్తికి చెందిన సురేష్ కుమార్, పుష్పావతిల కుమార్తె పునర్విక. పుట్టిన ఆరు నెలలకే పునర్విక శరీరంలో కదలికలు తగ్గిపోయాయి. తల్లిదండ్రులు డాక్టర్లను సంప్రదిస్తే.. పునర్వికను పరీక్షించిన వైద్యులు.. ఆమె అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఈ వ్యాధి కారణంగా పునర్విక వెన్నెముక కండరాలు క్షీణించి, శ్వాస తీసుకోవడం కష్టమయ్యే పరిస్థితి. దీని నుంచి బయటపడాలంటే పునర్వికకు రూ. 16 కోట్ల ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుందని

చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో.. 11కు చేరిన మృతుల సంఖ్య

మంత్రాలయం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం చిలకలడోణ వద్ద ఈనెల 16వ తేదీన బొలెరో వాహనం, సిమెంటర్ లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం పాఠకులకు విధితమే. ఈ ప్రమాదంలో గాయపడిన కొందరు క్షతగాత్రులు కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం చికిత్సల నుంచి కోలుకోలేక ఆర్. శుభ అలియాస్ సుబ్బమ్మ(32) అనే మహిళ మృతిచెందారు. మృతురాలిది కర్ణాటక రాష్ట్రం హాసన్ జిల్లా శెట్టిగేర్ గ్రామం. అలాగే ప్రమాదంలో గాయపడిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జయమ్మ(60) అనే మహిళ కూడా చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు వైద్యులు శనివారం తెలిపారు. సదరు మహిళది కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా కన్నెతనహళ్లి గ్రామం. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి సంఖ్య 11కు చేరింది. ఆసుపత్రిలో చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందడంతో వారి బంధువుల రోదనలు మిన్నంటాయి.

నీటి సంరక్షణ అవగాహన

- మొక్కల నాటే కార్యక్రమం విజయవంతం



కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే "కార్యక్రమంలో భాగంగా ఈరోజు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం మరియు డైట్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. "సేవ్ వాటర్" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నీటి వినియోగం అధికంగా ఉండే ఆసుపత్రులలో ప్రతి చుక్క నీటిని పొదుపు చేయడం చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల

డోన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త : డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి శనివారం మండలంలోని యు కొత్తపల్లి మల్యాల గ్రామాలలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన విధానం మౌలిక వసతులు పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం పథకం అమలులో సమగ్రంగా పరిశీలించారు పాఠశాల నిర్వహణలో ఉన్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సరిదిద్దాలని సూచించారు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అదేవిధంగా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి టీచర్ రాకపోవడంతో ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి హెచ్చరించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాని పల్లె శ్రీనివాస్ యాదవ్ సింగిల్ విండో ప్రెసిడెంట్ చనుగొండ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

సి క్యాంపు రైతు బజార్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త : కర్నూలు నగరంలోని సి. క్యాంపు రైతు బజార్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఏ. సిరి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రైతు బజార్‌లోని పరిస్థితులను పరిశీలించిన అధికారులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు బజార్‌లో ఉన్న మౌలిక వసతుల లోపాలపై వివరాలు సేకరించారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి కళ్యాణి, హార్టికల్చరల్ అసిస్టెంట్ శివకుమార్ హెల్త్ అధికారులు, అసిస్టెంట్ కమిషనర్లు, రైతు బజార్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని.. కౌతాళం..!

- పేరుకు మాత్రమే మండలం.. సమస్యల మయం

కౌతాళం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: కౌతాళం పేరుకు మాత్రమే మండలంగా ఉన్న అభివృద్ధిలో వెనుకబడిపోయిందనే విమర్శలు గ్రామస్థుల నుంచి వ్యక్తమవుతున్నాయి. మండలంలోని పలు శాఖలకు శాశ్వత అధికారులు లేకపోవడం, ఇన్‌చార్జ్‌లతోనే వ్యవహారం కొనసాగుతుండటంతో అభివృద్ధి పనులు నెమ్మదించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య గ్రామాన్ని తీవ్రంగా వేధిస్తోంది. నీటి వనరులు ఉన్నప్పటికీ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందడం లేదు. అత్యవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణం గత 15 సంవత్సరాలుగా ఆలస్యమవుతుండటం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కనిపించకపోవడం గమనార్హం. జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు లేకపోవడంతో ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నీరు ఉన్నా శుద్ధి సదుపాయాలు లేకపోవడం వల్ల తాగునీటి ఇబ్బందులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా గ్రామంలోని పైపులైన్లు పాడైపోవడంతో సరఫరా సక్రమంగా జరగడం లేదు. ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు స్పందించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కౌతాళం మండల అభివృద్ధిపై దృష్టి సారించి, ముఖ్యంగా తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

జలధారతో.. భూగర్భ జలాల పెంపుకు కృషి

- వేములవాడ జలహారతి కార్య క్రమంలో మంత్రి బీసీ

అవుకు రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: జలధారతో భూగర్భ జలాల పెంపుకు కృషిచేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేమలవాడలో నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొని మీడియాతో మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు ద్వారా రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీరు చెట్టు పథకం కింద వేములవాడలో 100 ఎకరాల చెరువును బలోపేతం చేసినట్లు తెలిపారు. అయితే వైసీపీ పాలనలో చెరువులు, కాల్వల అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జలధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. భూగర్భజలాలు పెరిగితే పంట ఉత్పత్తిపెరిగి రైతుల ఆదాయం కూడ పెరుగుతుందని పేర్కొన్నారు. తాను ఇంచార్జీమంత్రిగా ఉన్న అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. దానిఫలితంగా జిల్లా జిఎస్డీపి పెరగడంతో పాటు దాదాపు రూ.300 కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అయినట్టు వివరించారు. వేమలవాడలో రూ.20 లక్షల వ్యయంతో తూమును అభివృద్ది చేస్తే సుమారు 500 ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. దీని ద్వారా రైతులకు సాగునీరు అందడంతో పాటు వారి ఆదాయం కూడ పెరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఆక్వాసాగును ప్రవేశపెట్టెందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే మత్స్యశాఖ అధికారులతో, రైతులతో చర్చలు జరిపామని ఆక్వా పరిశ్రమను ప్రోత్సహించి రైతులకు అదనపు ఆదాయం కల్పించేదిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడవద్దు

- జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

నందికొట్కూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడవద్దని, పెండింగ్ కేసులు త్వరగా పరిష్కారించాలని, ప్రజా వేదిక సదస్సులో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆరా తీశారు. శనివారం ఆత్మకూరు సబ డివిజన్ పరిధిలోని నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులతో గౌరవంగా మాట్లాడి సమస్యలు పరిష్కారించాలన్నారు. సిసిటిఎన ఎస్ గురించి ,పనితీరు కేసు దర్యాప్తు పరిష్కారంలో వాటి పాత్రపై సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. కేసుల పెండింగ్‌లపై ఆరా తీశారు. నేరం చేసిన వారికి శిక్ష పడేలా దరాఖ్యప్తు నిర్వహిచి పోలీసు శాఖశ్రీపై ప్రజల నమ్మకాన్ని పెంచాలన్నారు. సైబర్ క్రైమ్ నేరా3లు , రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, మహిళల హాక్కులు, చట్టపరమైన రక్షణ, మహిళా సాధికారత మొదలగు అంశాలపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డియస్పీ రామాంజి నాయక్, నందికొట్కూరు పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా.. ప్రజా శ్రేయస్సుకే సేవ - మాజీ ఎమ్మెల్యే

: అభివృద్ధిపై ఓపెన్ డిబేట్‌కు మంత్రికి సవాల్

బనగానపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పనితీరుపై స్పందిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేశానని తెలిపారు. సర్పంచ్, జడ్పిటిసి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశానని పేర్కొన్నారు. 2014-2019 కాలంలో చేపట్టిన పనులపై ప్రశ్నలు లేవనెత్తుతూ, 2019-2024 మధ్య సచివాలయాలు, ఆర్బీకేలు, 100 పడకల ఆసుపత్రి, పట్టణ రహదారులు, గ్రామీణ తాగునీటి పథకాలు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు వివరించారు. కరోనా కాలంలోనూ అభివృద్ధి కొనసాగించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధి పనులు పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. భూసంబంధిత అంశాలు, మైనింగ్ కార్యకలాపాలు వంటి విషయాల్లో స్పష్టత అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చ జరగాలని, తాను చేసిన పనులు మరియు ప్రస్తుత పనులపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజల ముందు వాస్తవాలు ఉంచాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మంత్రి తన పదవికి తగిన విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని కాటసాని రామిరెడ్డి అన్నారు.

మహిళా భద్రత జాగ్రత్తే.. రక్షణ కవచం.. -డిఎస్పీ

నందవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: ఆమె ఇంటి గడప దాటితే సమాజం బాధ్యత మొదలవుతుంది అంటారు పెద్దలు. నిజమే మహిళలు నిర్భయంగా బతకాలంటే చట్టాలతో పాటు ప్రతిఒక్కరిలో అవగాహన భద్రత, జాగ్రత్త అవసరమని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి మర్రివాడ తెలిపారు. శనివారం సాయంత్రం నందవరం మార్కెట్ అవరణలో మహిళల భద్రతపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిమహిళ తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు ఒంటరిగా ప్రయాణించేటప్పుడు చుట్టుజరిగే వాటిని గమనించాలి. ముఖ్యంగా ప్రతిఒక్క మహిళకు ఇష్టమైంది బంగారమని ఆ బంగారాన్ని అరుబయట తిరిగే సమయంలో మోసగాళ్లు ఎటువైపు నుండి వచ్చినా ఆ చైన్ లాగుతారో తెలియదు ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు వాహనాలు కనిపిస్తే వెంటనే దారిమార్చుకోవడం లేదా, జనం ఉన్న ప్రదేశానికి వెళ్లడం మేలన్నారు. మీఫోన్‌లో లోకేష్ సేరింగ్ అన్‌లో ఉంచుకొని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మీ ప్రయాణ వివరాలు ఎప్పటికప్పుడు తెలియపరచాలి. అపరిచితుల నుండి వచ్చే విడియోకాల్స్ లింకులు అసలు క్లిక్ చేయవద్దున్నారు. సైబర్ నేరగాళ్లు మీ మొబైల్‌కు కాల్‌చేసి ఓటిపి, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత ఫోటోలు ఏవరితో పంచుకోవద్దు, సోషల్ మీడియాలో మీ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ప్రతివిషయం పోస్టుచేయవద్దు, మోసం జరిగిందనిపిస్తే వెంటనే 1930కి కాల్‌చేయాలి. వేధింపులు, గృహహింస ఎదురైతే మౌనంగా భరించవద్దు. భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) మహిళలకు బలమైన రక్షణ కల్పిస్తుంది. ధైర్యంగా ఫిర్యాదుచేస్తే చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. నీకు ఏదైనా ప్రమాదం సంభవించిన హెల్ప్‌లైన్ నంబర్లు గుర్తించుకొని 112, ఏదైనా అత్యవసర పరిస్థితి, 1091 వేధింపుల ఫిర్యాదు 181 గృహ హింస నుంచి రక్షణ 1098 పిల్లల రక్షణ కోసం, 1930 సైబర్ నేరాల ఫిర్యాదుచేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి, నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, మండల పరిషత్ అధికారి పుల్లయ్య, డిప్యూటి తహశీల్దార్ మహేష్, ఏఎస్ఐ నటరాజ్, హెడ్‌కానిస్టేబుల్ కోదండ రామిరెడ్డి, టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు మాధవరావు దేశాయ్, టీడీపీ నాయకురాలు పుష్పావతి, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ యాప్‌ను వినియోగించుకోవాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రైతులు వ్యవసాయాన్ని గిట్టుబాటుగా మార్లాడటానికి నూతన సాంకేతికతల డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం తెలిపారు. ఆమె శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులకు వ్యవసాయ అనుబంధ డిజిటల్ యాప్‌లపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఫార్మర్ ఐడితో సంబందించిన పథకాలు ముడిపడి ఉన్నాయన్నారు. డిజిటల్ యాప్‌లో రైతు సేవా కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. రైతుసేవా సిబ్బంది గోవర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ తనిఖీచేసిన సిఐ

బేతంచెర్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ అదేశాల మేరకు బేతంచెర్ల రైల్వేస్టేషన్‌ను సిఐ వెంకటేశ్వర్లు శనివారం తనిఖీచేశారు. ప్రయాణం కోసం వేచివుండే ప్రయాణికులతో స్టేషన్ అవరణలో ఉన్నటువంటి వ్యక్తుల వివరాలను అడిగితెలుసుకున్నారు. వారివద్దనున్న ప్రయాణపు బ్యాగ్‌లనుతనిఖీచేయడం జరిగింది. రైల్లో కొన్నిబాక్సులను ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీచేయడం జరిగింది. స్టేషన్‌లో వుండే ప్రయాణికులకు పలుసూచనలు చేశారు. ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

సెలవు దినాల్లో సైతం పన్నులు చెల్లించండి

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: సెలవుల్లోనూ పన్ను చెల్లింపుల కేంద్రాలు తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నామని నగరపాలక అదనపు కమిషర్ ఆర్‌జివి కృష్ణ శనివారం తెలిపారు. ఆస్తి, ఖాళీస్థల నీటిపన్నులు సులభంగా చెల్లించేందుకు ఆదివారం సెలవురోజు అయినప్పటికి నగరపాలక సంస్థ నూతన పాతకార్యాలయాలతో పాటు దండిగేరి పెద్దపడకావ 20, 21 సచివాలయాలు, బి క్యాంపు ఆరోరనగర్ 56, 57 సచివాలయల్లో గురురాఘవేంద్ర నగర్ రాజీవ్ గృహకల్ప 92, 93 సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84, 85 సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62 సచివాలయాలు ప్రత్యేక కౌంటర్లుపనిచేస్తాయని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు చెల్లించే అవకాశం ఉందన్నారు. పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆటల అధారిత విద్యతో పిల్లల మేధస్సు పెంచుతుంది

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: ఆటల అధారిత విద్యతో పిల్లల్లో యాక్టివిటిస్ పెరిగి మేధస్సు వృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ రూరల్ సూపర్‌వైజర్ పార్వతి తెలిపారు. శనివారం పోషణ పక్వాడలో భాగంగా ఓబులంపల్లి మూడవ అంగన్వడి కేంద్రంలో ఆట అధారిత విద్యతో పిల్లలచేత ఆటలు అడించే కార్యక్రమంనిర్వహించారు. ఆటల ద్వారా పిల్లలను యాక్టివిటిస్ చేసి ఆటలతో విద్యను నేర్పించారు. అనంతరం సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ ఆటల విద్యతో మేధోభివృద్ధితో సమగ్ర అభివృద్ధికి పునాది వేయగలం అన్నారు. 0-6 సంవత్సరాల పిల్లల్లో మెదడు అభివృద్ధి 80 శాతం ఉంటుంది. పిల్లలు ఈవయసులో ఏదైనా త్వరగా నేర్చుకుంటారని తెలిపారు. ఓబులంపల్లి అంగన్‌వ్వాడీ కేంద్రాలను తనిఖీచేసి రికార్డులు, స్టాక్ వెరిఫై చేశారు. అంగన్‌వాడీ టీచర్ సుమలత, పాల్గొన్నారు.

అవుకు శివాలయంలో అవినీతిపై విచారణ

అవుకు రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు అవుకు శివాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాల ప్రక్రియలో వస్తున్నటువంటి వార్త కథనాలకు స్పందించి దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాల చెంచన్న శనివారం సమగ్ర విచారణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దేవస్థానాభివృద్ధి మరియు పాదర్శకపాలన కోసం త్వరలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఆలయానికి వచ్చే ఆదాయం కోసం బ్యాంకులో శివాలయం పేరుతో ప్రత్యేక ఖాతా తెరవాలని సూచించారు. వీటితో పాటు ఆలయ అర్చకులకు, సిబ్బందికి శాశ్వత జీతాల ఏర్పాటు దేవస్థానంలో నెలకొన్న లోపాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అధికారుల నిర్ణయాల పట్ల అవుకు ప్రజలు శివభక్తులు హర్షం వ్యక్తం చేస్తు కమిటీ ఏర్పాటు ద్వారా ఆలయ నిర్వహణ మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్న క్యాంటీన్ కోసం ప్రజల ఎదురుచూపులు

కౌతాళం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా అతిపెద్ద మండలంగా పేరుగాంచిన కౌతాళంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కాకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, కౌతాళం వంటి పెద్ద మండలంలో ఈ సదుపాయం లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. పక్కనే ఉన్న కోసిగి మండలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయగా, కౌతాళంలో మాత్రం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం స్థానికుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. మండల పరిధిలోని 32 గ్రామా పంచాయతీ నుంచి ప్రతిరోజూ వందలాది మంది పనుల నిమిత్తం కేంద్రానికి వస్తుండగా, తక్కువ ధరలో భోజనం అందించే సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని, కౌతాళం మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం..



ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త: విద్యార్థుల సమస్యలపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్న డీఈఓను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆర్పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రీది, పిఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర నాయకుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మిగనూరులోని స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో డీఈఓ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ముఖ్యంగా కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా, వారు డీఈఓకు విచారణ చేయమని ఆదేశించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. డిప్యూటీ డీఈఓ సమస్యలపై విచారణ చేసి నివేదికలు పంపించినప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్జేడీ, విద్యాశాఖ కమిషనర్ స్పందించి డీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. నాయకులు నరసింహనాయుడు,లక్ష్మన్న, వెంకటేష్, అశోక్, హేమాద్రి, నిఖిల్, విజయ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది కార్యక్రమానికి విశేష స్పందన



బనగానపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : మండలంలోని టంగుటూరు ఉన్నత పాఠశాల మరియు కొండపేట మోడల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడి పిలుస్తోంద్ది కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎంఓ శ్రీమతి మాధవిలత, ఎంఐఎస్ ప్లానింగ్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి శ్రీమతి స్వరూప, జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎం.డి. ప్రసన్నకుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సదుపాయాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అర్హత కలిగిన, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

గ్యాస్ సిలిండర్ ప్రమాదంపై అవగాహన

డోన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలితే ఆ ప్రమాదం నుండి ఎలా రక్షించుకోవాలి అనే వాటి పైన శనివారం డోన్ అగ్నిమాపక శాఖ అధికారి రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పెట్రోల్ బంకులు గ్యాస్ గోడౌన్ దగ్గర ప్రజలకు అవగాహన కల్పించారు అదేవిధంగా గ్యాస్ గోడౌన్ దగ్గర పెట్రోల్ బంకుల దగ్గర పరిశుభ్రత ఉంచాలని సూచించారు సరిపడే నీటిని ఉంచుకోవాలా పెట్రోల్ బంకుల సమీపంలో పొగ త్రాగడం వంటివి నిషేధించాలని అక్కడ పనిచేస్తున్న వారికి హెచ్చరించారు అదేవిధంగా ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగినట్లయితే వెంటనే 101 08516 22 2099కి సమాచారం అందించాలని అధికారులు పేర్కొన్నారు. అగ్నిమాపక అధికారులు ప్రభాకర్ రాజశేఖర్ హరి ప్రసాద్ రవీంద్రనాథ్ రంగస్వామి రాజు గౌరీశంకర్ పాల్గొన్నారు..

నంద్యాలలో బయోడైజేస్టరు ప్రారంభం

నంద్యాల ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణంలో తడి చెత్త నిర్వహణను శాస్త్రీయంగా సమర్ధవంతముగా చేపట్టెందుకు అదునిక బయోడైజేస్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టరు రాజకుమారి తెలిపారు. శనివారము నంద్యాల పట్టణంలోని పోన్నాపురము కాలనీలో నిర్వహించి స్వర్ణాఅంధ్ర,స్వచ్ఛఅంధ్రా కార్యక్రమంలో బాగంగ 17లక్ష్యలతో నిర్మించిన బయోడైజేస్టిర్‌యంత్రాన్ని కలెక్టరు ప్రారంబించారు. కలెక్టరు మాట్లాడుతూ ఈ బయోడైజేస్టిర్ సౌకర్యము ద్వారా రోజుకు సుమారు 1000 కేజిల తడిచెత్తను వినియోగించి కేవలము 24గంటల వ్యవదిలోనే అదిక నాణ్యత గల ఎరువుగా మారుస్తుందని తెలిపారు. ఈ ఎరువును వ్యవసాయ భూముల్లో పండ్ల తోటల్లో అలాగు గృహస్థాయిలో పెంచుకునే మొక్కలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. తయారైన ఎరువును మరింత మెరుగైన నాణ్యాతతో పొందేందుకు సుమారు 30 రోజుల పాటు పత్యేక గుంతల్లో నిల్వ ఉంచితే అది మెత్తట ఇపొడి రూపములో మారుతుందని అనంతరము ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని కలెక్టరు తెలిపారు. పట్టణంలోని చిన్న పెద్ద హోటళ్ల యజమానులు తమ వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్తను ఈబయోడైజేస్టిర్ ద్వారా కంపోస్ట్‌గ మార్చుకోవాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు. ఈదివగా హోటళ్లయజామానులకు అవగామణ కల్పించేందుకు త్వరలో ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విదముగా పట్టణంలోని హస్టల్స్ నుండి ఉత్పత్తి అయ్యేతడి చెత్తను కూడా ఈ కేంద్రానికి తలరించిఎరువుగా మార్చుకునే అవకావాన్నిఇ వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ అదునిక సౌకర్యాన్నిఇ మున్సుపల్ అదికారులు సమర్దవంతముగా వినియోగించుకుని పట్టణంలో తడిచెత్త నిర్వమణను మెరుగుపరచాలని కలెక్టరు అదేశించారు. పట్టణాన్ని శుబ్రంగా పార్యవరణరహితంగా ఉంచడము ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మొత్తంగా బయోడైజేస్టిర్ సౌకర్యం ద్వారా తడి చెత్తను విఉలవైన వనరుగా మార్చుకుంటూ సుస్థిర పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలకమైన అదుగుగా నిలుస్తుందన్నారు. పట్టణ స్వచ్ఛతను మరింత బలోపేతము చేయడములో ఇది కీలకమైన ముందడుగు అవుతుందని కలెక్టరు పేర్కొన్నారు.

చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ

అవుకు రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవుకు మండలం వేములపాడు గ్రామంలో నిర్వహించిన జలధార జలహారతి కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి స్థానిక కటూమి నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శ్రమదానంలో భాగంగా చెరువుపూడికతీత పనులకు మంత్రి ప్రత్యేకపూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. మంత్రి గ్రామప్రజలతో కలసి సుమారు 2 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి చెరువు కట్టను పరిశీలించారు. పంటకాల్వకు వెళ్ళు తూము దెబ్బతిన్నవిషయం తెలుసుకుని స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. మంత్రి ఊపాధి కూలీలతో మాట్లాడిన మంత్రి చెరువు మరమ్మత్తుల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధిహామి కూలీలతో కలిసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి గ్రామంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కాలువల శుబ్రతకు కలెక్టరు ప్రత్యేక దృష్టి

నంద్యాల, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాదాన్యతనిస్తూ జలదార జలమారతి కార్యక్రమాన్ని సమర్దవంతముగా అమ చేస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి అన్నారు. శనివారము పట్టణంలోని స్వర్ణాంద్రా, స్వచ్ఛంద్రా కార్యక్రమంలో కలెక్టరు కెసిలో పూడికతీత పరిశుబ్రత కార్యక్రమమాల్లో స్వయంగా పాల్గొని పూడికను బయటకు తీవారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ పట్టణంలోని అనేక కాలువలు పూడికతో నిండిపోవడముతో నీటి ప్రవాహానికి అడ్డంగా మారిందన్నారు. కాలువల్లో మొక్కలు పొదలు అదికముగా పెరగడము వల్ల మురుగు నీటి నిల్వ ఉ ఏర్పడి పారిశుద్య సమస్యలు తీవ్రతరము అవుతున్నాయని చెప్పారు. కాలువల శుబ్రతపై మున్సుపల్ అదికారులు తోణ చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు. ఇందుకు సంబందించి తోణమే సమగ్ర ప్రణాళిక సిద్దం చేసిపట్టణంలోని ప్రదా కాలువలన్నింటిని దశలవారిగా శుబ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంబించాలని సూచించారు. భవిషత్తులో కాలువల్లో చెత్త వేయకుండా నిరోదించేందుకు ప్రతి ముఖ్య కాలువల వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నీటి వనరులను కలుషితం చేసే వారికి బారీ జరిమానాలు విదించడముతో పాటు చట్టపరమైన కఠిన చన్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి వనరుల పరిరక్షన ప్రతి ఒక్కరి బాద్యత అని కలెక్టరు చెప్పారు. రాబోవు తరాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలంటే ప్రజల బాగాస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ఈ శుబ్రత కార్యక్రమాల్లో వార్డు ప్రజాప్రతినిదులు స్థానికులు స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కర్యాక్రమంలో మున్సుపల్ కమీషనరు బండిశేషన్న ఇరిగేషన్ అదికారులు పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా అపరేషన్ వజ్రపహార్



నంద్యాల, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి : జిల్లా వ్యప్తంగా నేరనియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ మారకద్రవ్యాల నియంత్రణ లక్ష్యయంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతలకు భరోసా కల్పించేందుకు అపరేషన్ వజ్రపహార కార్యక్రమము జిల్లా వ్యాప్తంగా శనివారము తెల్లవారుజామున నిర్వహించారు. యస్పి సునీల్ షేరాన్ అదేశాల మేరకు కోవెలకుంట్ల, పాణ్యం, బేతంతచెర్ల సర్కిల్ పరిదిలో అపరేషన్ వజ్రపహార్ కార్యక్రమ నిర్వహించారు. కోవెలకుంట్ల సర్కిల్ పరదిలో కంపమల్ల గ్రామం నందెఉ మరియు బేతంచెర్ల టౌన్ నందు పాణ్యంలోనాఇ సుగాలిమెట్ట పాములపాడు పోలీసు స్టేషనన పరిదిలో ఎర్రగూడూరు గ్రామం నందు అయా పోలీసుఅదికారులు సిబ్బంది తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్స్ నిర్వహించారు. ఈ అపరేషన్లఓ సరి అయిన దృవపత్రాలు లేని పలు మోటారు బైకులకు జరిమాన విదించడముతో పాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిల్లు స్వాదీను చేసుకోవడము జరిగింది.

నీటి సంరక్షణ మనందరి బాధ్యత..

చాగలమర్రి రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : భూగర్భ జలాలు గణనీయంగా పడిపోవడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతంలో త్రాగునీటి కొరత తీవ్రంగా కనిపిస్తోందని నీటిని సంరక్షించుకోవడం, నీటిని పొదుపు చేయడం మనందరి బాధ్యత అని చాగలమర్రి మండల తహసిల్దార్ ఫణీంద్రుడు, ఇన్చార్జి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి అన్నారు. శనివారం ముత్యాలపాడు గ్రామంలో ఎర్ర చెరువు వద్ద జలధార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జలం జీవం కార్యక్రమంలో భాగంగా అధికారులు, రైతులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చెరువు కట్ట మీద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు అమలు కానున్న ప్రణాళిక మండలంలో నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్, వర్షపు నీటిని సంరక్షించుకోవడం వంటి అంశాలను పటిష్టం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. నీటి సంఘం అధ్యక్షుడు ఇండ్ల గోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, హౌసింగ్ ఏఈ నవీన్, మండల కోఆర్డినేటర్ రాజకుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది , అంగన్వాడి టీచర్లు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ విరాళం..

కర్నూలు సీటీ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉండడం సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. కర్నూలు లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు డాక్టర్. శంకర్ శర్మ పెద్ద మైక్ సెట్ విరాళంగా అందించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతాధికారులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ అరుణ, సలోమి పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి



ప్యాపిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని మండల వ్యవసాయ అధికారి రాకేష్ కోరారు. మండలంలోని సిగురుమాన్ సర్కిల్ సమీపంలో మన గ్రోమోర్" నూతన వ్యవసాయ దుకాణంను శనివారం ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే లక్ష్యంగా దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఏరియా ఆపరేషన్ మేనేజర్ ధనుంజయ్, ఏరియా మార్కెటింగ్ ప్రతినిధి గిరి, స్టోర్ మేనేజర్ రాయల్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజహళ్లి చెరువులో.. నల్లమట్టి దోపిడి..!

(మొదటి పేజీ తరువాయి) : లేకుండా చెరువులోని నల్లమట్టిని తవ్వి ఎమ్మిగనూరు, కోడుమూరు, గూడురు, బెళగల్ మండలాలలోని ఇటుకల బట్టీలకు అమ్మకాలు మొదలు పెట్టారు. దీంతో రోజుకు లక్షల్లో ధన ం ఆర్జించారు. అనుమతి ఇచ్చిన గడువు అయిపోయినప్పటికి అధికార బలంతో నల్లమట్టిని తవ్వడం మానలేదు. **-టిప్పర్లను అడ్డుకొని తిరగబడ్డ గ్రామస్థులు:** శనివారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన దరగయ్య, దివాకర్, వలి, రామాంజినేయులు, మధులతో పాటు మరికొంత మంది రైతులు చెరువులోని మట్టిని తీసుకొని తమపొలంలో వేసుకునేందుకు చెరువులోకి వెళ్లి మట్టిని ట్రాక్టర్లతో తీసుకొని తమ పోల ం వైపు వెలుతున్నారు. దీన్ని గమనించిన పోలీసులు దివాకర్ అనే రైతును వెంటబడి కొట్టారు. చెరువులోని మట్టిని ఎలా తీసుకొని నీ పొలంలో వేసుకుంటావు అనుమతి ఉందా అని కొట్టారు. దీంతో దివాకర్ ఉదయం గ్రామంలోకి వెళ్లి మన గ్రామం మట్టిని మన పొలంలో వేసుకునేందుకు పర్మిషన్ కావాలని పోలీసులు కొడుతున్నారని గ్రామస్థులకు చెప్పడంతో శనివారం ఉదయం గ్రామంలోని దాదాపు 300 మంది రైతులు, యువకులు మాగ్రామం మట్టిని మాకుకాకుండా ఎక్కడికో ఎలా తీసుకువెలతారు అందులోని అనుమతులు కూడా లేవని గ్రామస్థులు మట్టితో ఉన్న ఉన్న టిప్పర్లను అడ్డగించారు. దారికి అడ్డంగా ట్రాక్టర్లు పెట్టారు. అధికారులు రావాలి అక్రమంగా నల్లమట్టిని తవ్వి తీసుకువెలుతున్న టిప్పర్లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తు నిరసనకు దిగారు. దీంతో గోనెగండ్ల సీఐ చంద్రబాబు సంఘటనా స్థలం చేరుకొని ప్రజలకు శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అనుమతి లేకుండా ఉన్న టిప్పర్లపై కేసు నమోదు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే మీ గ్రామంలోని నల్లమట్టిని మీరు తోలుకుంటే మాకు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలకు తెలపడంతో వారు శాంతించారు. అయితే రెవెన్యూ అధికారి మాట్లాడుతూ నల్లమట్టి ఇటుకల కోసం తవ్వడం 17వ తేదితోనే అయిపోయింది. ప్రస్తుతం తవ్వడం గురించి మాకు తెలియదని తెలిపారు. **-రైతుల పేరుతో మరో అనుమతి తీసుకొని ఇటుకలకు మళ్లింపు:** అధికార బలం ఉంటే ఏమైనా చేవచ్చునని మరో సారి చూపించారు. గంజహళ్లి గ్రామంలోని 14 రైతుల పేర్లపై పొలంకు నల్లమట్టి తోలుకునే విధంగా 10-4-26 నుంచి 25-4-26 రెండో అనుమతి పత్రం తీసుకొని దాని ద్వారా కూడా మట్టిని తవ్వి ఇటుకల తయారీ మట్టి మళ్లిస్తున్నారు. **-నల్లమట్టి మాపోలకు తోలకుంటే పోలీసులు చితకబాదారు:** దివాకర్ రైతు, గంజహళ్లి. మాగ్రామ చెరువులోని మట్టిని మాపోలంలో వేసుకునేందుకు శనివారం తెల్లవారుజామున చెరువుకు వెళ్లి మట్టిని ట్రాక్టర్‌లో వేసుకొని పొలంకు వెలుతుండగా గోనెగండ్ల కు చెందిన ఇద్దరు పోలీసులు నాపై దాడిసి చితకబాదారు. చెరువులోని మట్టిని ఎలా తీసుకువెలతావని ఇదెక్కడి న్యాయం సార్ మాగ్రామం మట్టిని మేము తీసుకోరాదు. కాని ఎక్కడో ఉన్న నాయకులు మాత్రం అమ్ముకోవచ్చా అని ప్రశ్నించారు. వాళ్లది ప్రభుత్వం అయితే ఏమైనా చెయచ్చాసార్ అని దివాకర్, మల్లేష్, వెంకటేష్‌లు ప్రశ్నించారు.

పునర్వికకు.. పునర్జన్మ..!

(మొదటి పేజీ తరువాయి) : సూచించారు. అయితే సెలూన్ షాపులో పనిచేసే సురేష్ కుమార్‌కు.. అంత మొత్తాన్ని ఎలా సేకరించాలో అర్థం కాలేదు. ఓ వైపు చిన్నారి ప్రాణం.. మరోవైపు అంతంత మాత్రంగా ఆర్థిక పరిస్థితి. ఈ సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజల చిన్నారి పునర్వికకు అండగా నిలిచారు. సేవ్ పునర్విక హ్యాష్ ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యింది. పునర్విక కథ ప్రతి ఒక్కరినీ కదిలించింది. పసిపాప ప్రాణాన్ని నిలబెట్టేందుకు తెలుగు ప్రజలు తమ ఉదారతను చూపించారు. లక్షలాది మంది దాతలు స్పందించారు. తమకు తోచిన సాయం అందించటంతో రూ. 10 కోట్లు సమకూరాయి. ఇంకో రూ. 6 కోట్లు అవసరం కాగా.. చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న నారా లోకేష్.. ఆ కుటుంబానికి అండగా నిలిచారు. రూ.6 కోట్లు ప్రభుత్వం తరుపున సమకూరుస్తామని మా టఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం విదేశాల నుంచి ఇంజెక్షన్ తెప్పించేందుకు తన వ్యక్తిగత సిబ్బందిని రంగంలోకి దించారు నారాలోకేష్. అన్నిఅనుమతులు వేగంగా మంజూరయ్యేలా చూశారు. దీంతో చిన్నారి పునర్వికకు పునర్జన్మ లభించింది. శనివారం ఆమెకు కావాల్సిన ఇంజెక్షన్ వైద్యులు అందించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు నారాలోకేష్. పునర్వికను ఎత్తుకుని లాలించారు. వందేళ్లు చల్లగా ఉండు తల్లీ అంటూ దీవించారు. తమ కుమార్తె ప్రాణాలను కాపాడిన నారా లోకేష్‌కు, తెలుగు ప్రజలకు పునర్విక తల్లిదండ్రులు కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలియజేశారు.

వైయస్సార్సీపి నాయకుడి మాతృమూర్తి మృతి..

చిప్పగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : మండల వైఎస్సార్సీపీ నాయకులు నగరడోన లింగారెడ్డి తల్లి పచ్చర్లపల్లి తిప్పమ్మ (80) అనే వృద్ధురాలు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హుటాహుటనా నగరడోన గ్రామానికి వెళ్లి తిప్పమ్మ మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లింగారెడ్డిని పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే నగరడోన గ్రామంలో మృతి చెందిన బారికి గుండా మృతదేహానికి కూడా ఎమ్మెల్యే విరుపాక్షి పూలమాలవేసి నివాళులర్పించారు.

మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో పార్లమెంటు ముందుకు తీసుకు రావడాన్ని స్వాగతించాల్సిన సమయంలో, కాంగ్రెస్ పార్టీ రాజకీయ కారణాలతో అడ్డుకోవడం బాధాకరమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే ఈ బిల్లును అడ్డుకోవడం వెనుక రాజకీయ లాభనష్టాలే కారణమని ఆరోపిస్తున్నారు. గతంలో దేశ ప్రజలు ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ వంటి మహిళా నాయకులను ఆదరించినప్పటికీ, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుపై వ్యతిరేక ధోరణి ప్రదర్శించడం కాంగ్రెస్ పార్టీ వైఖరిపై సందేహాలు కలిగిస్తోందని విమర్శకులు అంటున్నారు. ఈ బిల్లు అమలైతే మహిళల ప్రాతినిధ్యం పెరిగి దేశ రాజకీయ వ్యవస్థలో సానుకూల మార్పులు వచ్చేవని వారు అభిప్రాయపడుతున్నారు.

దళిత రిజర్వేషన్ హక్కుల రద్దు రాజ్యాంగానికి విరుద్ధం

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : దళితుల రిజర్వేషన్ హక్కులను మత మార్పిడి పేరుతో తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న అధ్యక్షతన, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు నిర్వహణలో దళిత క్రిస్టియన్ రిజర్వేషన్ల అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు/తీర్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే షెడ్యూల్డ్ క్యాస్ట్ హోదా కోల్పోవడం అన్యాయమని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 17 (అంటరానితనం రద్దు), ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ)లకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ఎస్సీ హోదాను మతానికి పరిమితం చేయడం అన్యాయం కాగా, తరువాత సిక్కులు, బౌద్ధులకు విస్తరించినప్పటికీ క్రైస్తవులు, ముస్లింలను వెలివేయడం వివక్షతగా ఉందన్నారు. దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదాను విస్తరించాలని, మత పరిమితులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్, సిపిఐ నాయకులు రామకృష్ణారెడ్డి, కుల వివక్ష పోరాట సమితి అధ్యక్షుడు ఆనందబాబు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్ అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు విభాగాల నాయకులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ప్యాపిలి, ఏప్రిల్ 18,ప్రభాతవార్త : మండలంలోని రాచర్ల గ్రామ సమీపంలో ప్రియాసిమెంట్ ఫ్యాక్టరీలో శనివారం ప్రజ్ఞప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వభారతి మెడికల్ కళాశాల, జనరల్ హాస్పిటల్ కర్నూల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సిజిఎం చెవూరి మల్లికార్జునరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వైద్య శిబిరంలో రాచర్ల, బోయిన చెరువుపల్లి, నేరేడుచర్ల, లక్ష్మీతండా, కౌలుపల్లి, బూరుగుల, మర్రికుంటతండా, సీతమ్మ తండా, కొమ్మముర్రి, శ్రీపురం కాలనీ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులను అందించారు. ఉచితంగా ల్యాబ్ పరీక్షలు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, శ్రీ ఆనంద భాస్కర్ డీజిఎం, తమ్మినాన కోటేశ్వరరావు, పిఆర్ఓ చంద్రమోహన్, సీఎంఓ సిబ్బంది, ప్రియా సిమెంట్ హాస్పిటల్, ప్రిన్సిపాల్ కుమారన్, సిబ్బంది, ప్రియాసిమెంట్ హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దుర్తి గ్రామపంచాయతీలో వేలం పాటలు

వెల్దుర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ వేలాలు పంచాయతీ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి లక్ష్మినాథ్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. వేలంపాటల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసులు పంచాయతీ కార్యాలయం ఆవరణలో బందోబస్తు చేపట్టారు. మొదటి రోజున జంతువధశాలను రూ.1,88,000తో కటిక చాంద్ బాషా, పెద్ద మాంసం అంగడి 1,2లను రూ.14,100 చొప్పున షేక్ చాంద్ బాషా, షేక్ ఫక్రుద్దీన్‌లు దక్కించుకున్నారు. వేలం పాటలను డీఎల్పీవో లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్‌లు పర్యవేక్షించారు. పార్కింగ్, దిన మార్కెట్, వారం సంత, వ్యాపార దుకాణాలకు సంబంధించి వేలంపాటలో పాల్గొనేందుకు గుత్తేదారులు ఆసక్తిచూప లేదు. దీంతో వేలం పాటలను ఈనెల20వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ అధికారి పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ్ ఆంధ్ర,స్వచ్ఛభారత్



వెల్దుర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో శనివారం స్వచ్ఛ్ ఆంధ్రస్వచ్ఛభారత్ కార్యక్రమం వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. వారు సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. పోలీస్ స్టేషన్ కాంపౌండ్ లో ఉన్న పరిసరాలను సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేశారు. కాంపౌండ్ లో ఉన్న చెత్త చెదారం క్లీన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు హనీఫ్, ఫణి రాజ్, హెడ్ కానిస్టేబుల్స్ ఖాద్రి, కలాం, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు శివరాముడు, రాంబాబు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు..

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వపాఠశాలలో విద్యాబోధన-ఎంఈఓ సుభాన్

పగిడ్యాల, ఏప్రిల్ 18,ప్రభాతవార్త : ప్రైవేట్ ప్రాథశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన కొనసాగుతుందనీ ఎంఈఓ సుభాన్ అన్నారు. స్థానికి ప్రాథమిక పాఠశాల (ట్యాంకుబడి) వార్షికోత్సవం శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రమణమ్మ అధ్యక్షతన ఎంఈఓ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే చదువురాదనీ, చేస్తున్న ప్రచారంలో వాస్తవంలేదన్నారు. ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అభ్యషించి ఉపాధ్యాయ వృత్తిచేపట్టారనీ చక్కగా విద్యను భోదిస్తూ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఎ ంఈఓ -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదం డ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయనీ, చక్కగా విద్యాబోధన ఉపాధ్యాయులు చేస్తున్నారన్నారు. స్థానిక జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదిని పూర్వపు విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్నారన్నారు. మీకు కూడా బాగా చదువుకుని ఉన్నత స్థాయి రావాలన్నారు. 4వతరగతి చదువుతున్న సాయి ప్రణవి, దీపిక తల్లి లక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చదువు బాగా చెపుతున్నారనీ అయితే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడే విధంగా తయారు చేయాలనీ సూచించారు. మౌనిక తల్లి ఉమాదేవి మాట్లాడుతూ చదువు బాగా చెపుతున్నారు. పాఠశాలకు గేటు ఏర్పాటు చేయాలనీ, గోడలకు దేశం కోసం సేవచేసిన నేతల చిత్రాలను వేయించాలన్నారు. పాఠశాల వార్షోకోత్స వం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.బాల మద్దిలేటి, పి.రామకృష్ణ, నాగరాజు, కవితాబాయి, బీరవోలు పాఠశాల హెచ్ఎం వాసు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అనుభవం సమాజానికి మార్గదర్శకం

: ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

కోసిగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని, నాలుగు దశాబ్దాల పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయుడు ఫణి రాజమౌళి సేవలు ఆదర్శనీయమని మంత్రాలయం నియోజక ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి కొనియాడారు.. కోసిగిలో 40 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందుతున్న ఎస్పి.రాజమౌళికి ఏర్పాటు చేసిన పదవీవిరమణ సభలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.. ముందుగా పదవీవిరమణ పొందుతున్న రాజమౌళి దంపతులను ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, వైకాపా జిల్లా నాయకులు మురళీమోహన్‌రెడ్డిలు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ నంద్యాల జిల్లా బండిఆత్మకూరులో జన్మించి సామాన్య ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించి, 40 ఏళ్ల 8 నెలల పాటు వేలాది మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత రాజమౌళికే దక్కుతుందని ప్రశంసించారు.. ఉద్యోగ విరమణ అనేది కేవలం విధి నిర్వహణకు ముగింపు మాత్రమేనని, కానీ అతని అనుభవం, జ్ఞానం సమాజానికి ఎల్లప్పుడూ మార్గ దర్శకంగా ఉంటాయన్నారు.. అనంతరం వచ్చిన ఉపాధ్యాయులు, బంధువులు రాజమౌళి దంపతులను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఎంపిపీ లవకుశ ఈరన్న, నాడుగేని నాగరాజు, ఎంఈవో-1 బాలయ్య, ఎంఈవో-2 శ్రీనివాసులు, కౌతాళం ఎంఈవో శోభారాణి, ఖలీల్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాయల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

జూపాడుబంగ్లా,ఏప్రిల్ 18,ప్రభాతవార్త: జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామ సచివాలయాన్ని శనివారం ఎంపిడిఓ గోపికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాతజరుపట్టిక, ప్రజలకు అందుతున్న సేవల జాబితాను పరిశీలించారు. విఆర్ఓ రహీమ్ 15 రోజుల నుండి హాజరుపట్టికలో సంతకాలు చేయకపోవడంతో ఎంపిడిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విఆర్ఓపై తహాశీల్థార్ చంద్రశేఖర్ నాయక్‌కు ఫిర్యాదుచేశారు. రహీమ్‌కు షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు తహాశీల్థార్‌కు తెలిపారు.ఎంపిడిఓ మాట్లాడుతూ కొందరు సచివాయలయఉద్యోగులు సమయపాలనపాటించడం లేదని, మరికొందరు విధులకు సక్రమంగా హాజరు కావడంలేదన్నారు. ఆలస్యంగా వస్తూ..త్వరగా వెళ్లిపోతున్నారనే విమర్శలున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే కొందరి పరిస్థితి ఇలాగే ఉందన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు రోజు సమయానికి రెండు సార్లు ముఖహాజరు వేయాల్సి ఎంది అనిఅన్నారు.ఇలాచేయకపోతే క్యాజువల్ లీవ్(సిఎల్)గా పరిగణిస్తామని హెచ్చరించారు.

స్వర్ణాంధ్రా స్వచ్ఛాంధ్రాతో పాండురంగని కోనేరు శుబ్రం

కోవెలకుంట్ల, ఏప్రిల్ 18,ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీపాండురంగ స్వామి దేవాలయం వద్ద ఉన్న కోనేరులో స్వర్ణాంధ్రా సచ్చాంధ్రా కార్యక్రమము నిర్వహించారు. మూడవ శనివారము కాబట్టి ఈఓ ప్రకాష్‌నాయుడు సారథ్యంలో పట్టణంలో కోనేరులో స్వర్ణాంధ్రా సచ్చాంధ్ర కార్యక్రమము నిర్వహించారు. ఇందులో కోనేరులో ఉన్న పూడికను తీసివేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ వరప్రసాదు, తహాశీలుదారు పవన్‌కుమారురెడ్డి మండల స్థాయి అదికారులు వెలుగు ఎపియం చంద్రశేఖరు, ఎపిఓ శ్రీకళ, ఎఈలు రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన టీడీపీ ఇన్‌చార్జి

– కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు

మంత్రాలయం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నుంచి ఎస్సీ కాలనీకి పంచాయతీ నీరు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.ఈ విషయంపై పలుమార్లు గత ప్రభుత్వంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించలేదు. ఈ విషయంపై న్యాయవాది విజయ్‌కుమార్, జనసేన నాయకుడు యేసేపు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, టీడీపీ ఇన్‌చార్జి సొంత నిధులతో ఎస్సీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించినట్లు వారు తెలిపారు. ఎస్సీ కాలనీవాసులు నీటి సమస్య పరిష్కారమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. సహకరించిన మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, యువ నాయకులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డిలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

దేవనకొండ ఎంఈఓ-I ఉస్మాన్‌బాషా బాధ్యతల స్వీకరణ

దేవనకొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; దేవనకొండ మండల ఎంఈఓ-1గా ఉస్మాన్‌బాషఁ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పెద్దకడబూరు మండలం నుంచి బదిలీపై దేవనకొండ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ-1 ఉస్మాన్‌బాషా మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై, పాఠశలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. విద్యారంగ, ఉపాధ్యాయరంగ సమస్యలు ఉన్న వారు నేరుగా తనదృష్టికి సమస్యలను తెలియజేయవచ్చన్నారు.

ఫీజు కట్టలేదని ఇంటికి పంపించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

ఆదోనిలీగల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; విద్యార్థులు ఫీజులు కట్టలేదని ఇంటింకి పంపించిన పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఫీజులు కట్టలేదని మానసికంగా ఒత్తిడికి గురిచేస్తూ విద్యార్థులను అందరి ముందు అవమానించిన పాఠశాలల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న మొత్తంలో బకాయిలు ఉన్నా కఠినంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని, విద్యాసంస్థలు వ్యాపార ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు సంజయ్, నాయకులు గౌస్, యశ్వంత్, సంతోష్, నరసింహా, మహేష్, రాజు పాల్గొన్నారు.

జలధార - జలహారతి పై ఉపాధిసిబ్బందితో సమీక్ష

పగిడ్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : జలధార – జలహారతిపై మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బందితో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి నగేష్ సమీక్షించారు. భూగర్భజాలను పెంపొందించేందుకు వంద రోజుల ప్రణాళిక తయారు చేయడంతోపాటు పనులు కూడాను పూర్తిచేయాలనీ ఆదేశించారు. మండలంలో చెరువులు చెక్‌డ్యాంలు, కుంటలు పూడికతీత, మరమ్మతు చేపట్టే పనులు ఎన్ని ఉన్నాయనీ ఆరాతీశారు. మండలంలో చెరువులు లేవనీ, 3కుంటలు ఉన్నాయనీ ఏపిఓ మద్దిలేటి, ఈసి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టెక్నికల్ అస్టింట్‌లు తెలిపారు. 100రోజుల ప్రణాళికలో భాగంగా మూడు కుంటలకు సంబంధించిన పనులను నిర్ణయించిన సమయంలో పూర్తిచేయించాలన్నారు. ఎపిఓ మద్దిలేటి,ఈసీ నజీర్,టీఏ చంద్రశేఖర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రూపేష్, పీల్డుఅసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

హాలహర్వి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మండలకేంద్రమైన హాలహర్విలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ వరలక్ష్మి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతవల్ల సంపూర్ణఆరోగ్యం లభిస్తుంద న్నారు. అపరిశుభ్రత వల్ల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తిచెందే అవకాశం ఉందన్నారు.ఇంటి పరిసరాలు శుభ్రంగాఉంచుకుంటే ఎలాంటివ్యాధులు వ్యాప్తిచెందవని తెలిపారు. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబండిలో వేయాలని కోరారు. ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు,పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, మంజునాథ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ సీనియర్ టీ20కి మద్దికెర యువకుడు ఎంపిక

మద్దికెర, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన కాటూరి ప్రభాకర్ మరియమ్మ దంపతుల ఏకైక కుమారుడు కాటూరి ప్రమోద్ కుమార్ సీనియర్ టీ 20కి మరియు వన్డే క్రికెట్ స్టేట్ క్రికెట్ ప్రాబబిలిటీ ప్రోబాబ్లేసుకి ఎంపికవ్వడం జరిగిందని ఆ యువకుడు తెలిపారు. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి క్రికెట్‌పై ఇష్టంతో సాధన చేయడం జరిగిందని, నేడు ఈ స్థాయికి ఎంపిక అవ్వడం, దేశం తరపున ఆడడమే నా యొక్క అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు.క్రికెట్‌లో ఈ స్థాయికి ఎంపిక కావడంతో గ్రామంలోని మిత్రులు, బంధువులు, కాలనీవాసులు ఆ యువకునికి అభినందనలు తెలిపారు.

ఘనంగా కిండర్ గార్డెన్ కాన్వొకేషన్ డే

మద్దికెర, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; మద్దికెర మండలకేంద్రంలోని శ్రీ విద్యాసాయి విద్యాసంస్థ యాజమాన్యం కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత శనివారం నాడు డీపీ ఏపీ కళ్యాణ మండపంలో ఘనంగా కిండర్ గార్డెన్ కాన్వొకేషన్‌డే ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ కొండయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాగిణి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ఉన్నత శిఖరాలకు ఎదిగిన తర్వాత గుర్తుకు వచ్చేది విద్యా సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బడిబాట పడుదాం.. భవిషత్తు తీర్చుకుందాం..

పత్తికొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: ఈ నెల 17 నుండి 23వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదు ఏళ్ళుపైడిన వారిని బడిలో చేర్చాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులు కల్పిస్తున్నదని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని వారు అవగాహన కల్పించారు.

బెట్టింగ్ జోలికి వెళ్ళోద్దు.. జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

తుగ్గలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో యువత బెట్టింగుల జోలికి వెళ్ళి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ సూచించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు విచ్చలవిడిగా పెరుగుతున్న బెట్టింగ్ అలవాట్లు యువత ఉజ్వల భవిషత్తును బుగ్గిపాలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో క్రికెట్ బెట్టింగులు ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో యువత పెడదారి పడుతున్నారన్నారు. తక్షణమే డబ్బు సంపాధించాలనే అత్యాశతో కష్టార్జితాన్ని జూదానికి తగలేస్తున్నారని, దీని వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని, క్షణికానందం కోసం జీవితాలను పణంగా పెట్టవద్దని సి.ఐ.తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సి.ఐ.తెలిపారు.

24 రోజులకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నందికొట్కూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: దశాబ్దాలుగా శ్రీశైలం నీటి ముంపు భాధితులకు అన్యాయం జరుగుతున్న పాలకులు, అధికారులు స్పందించక పోవడంతో 32మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని నీటి ముంపు భాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవో ప్రకారం తమ ఉద్యోగవకాశాలు ఇవ్వాలని కోరుతు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 24వ రోజు కొనసాగాయి. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహాం వద్ద శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారని అయితే అధికారంచేపట్టి రెండుఏళ్ళు గడుస్తున్న పట్టించుకోవడం లేదని ఇప్పటికైన వారు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. నీటి ముంపు భాధితులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులను తక్షణమే ఉపసంహారించుకోవాలి..

నందికొట్కూరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త: మధ్యాహ్నం భోజన పథకంపై ప్రదానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు జిల్లావిద్యాశాఖ అధికారి ఇచ్చిన షోకాజ్ నోటీసులను తక్షణమే ఉపసంహ్మరించు కోవాలని యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, జిల్లా కార్యదర్శి ముర్తుజావలి డిమాండ్ చేశారు. శనివారం శ్రీనంది జూనియర్ కళాశాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఐవీఆర్ఎస్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అభిప్రాయాలు సేకరించడం జరిగిందని, దాని ఆధారంగా నంద్యాల జిల్లాలో 77 మంది ప్రధానోపాధ్యాయులకు మరియు 26 మంది మండల విద్యాశాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని నందికొట్కూరు డివిజన్ యూటిఎఫ్ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నప్పటికి ఐవీఆర్ఎస్ సిస్టం వినియోగించడంలో అవగాహన లేక పోవడం వలన సరిగా ఎంపికలు జరగక, అంతే కాక వంట ఏజెన్సీల మధ్య ఉన్న వర్గ విభేదాలతో ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశాలు ఉంటాయని వీటిని పరిగణంలోకి తీసుకోనకుండా అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం ధారుణమని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే నిర్వాహాకులపై చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహాణలో తలమునకలైన ఉపాధ్యాయులపై ఎంఈఓ లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం వలన ఉపాధ్యాయులు భయాందోళనకు గురి అవుతున్నారని కావున నోటీసులను తక్షణమే ఉపసంహారించుకోవాలని వారు కోరారు. రాముడు, వాసు, మనోహార్, రంగస్వామి, నాగేశ్వరరావు, జగదీష్, మధు, సురేంద్ర, మునీంద్ర పాల్గొన్నారు.

స్వీయ గణనలో ప్రజల ముందడుగు అవసరం

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః దేశాభివృద్ధి లో కీలకమైన జనగణనలో భాగంగా జరుగుతున్న స్వీయ గణన ప్రక్రియలో ముందడుగు అవసరమని ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరిలు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం తమ వివరాలు స్వయంగా నమోదుచేసుకోవడం ద్వారా ఈప్రక్రియ విజయవంతం చేయాలని తెలిపారు. శనివారం నగరంలోని మాధవినగర్‌లో గౌరు చరితారెడ్డి, పసుపుల గ్రామంలో బొగ్గుల దస్తగిరి తమ నివాసాల వద్ద మొబైల్ ఫోన్లద్వారా డిజిటల్ విధానంలో స్వీయ గణన నమోదు చేసుకున్నారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఏప్రిల్ 16 నుండి 30 వరకు నిర్వహిస్తున్న స్వీయ గణనలో ప్రజలు స్వచ్ఛదంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మే 1 నుంచి 30 వరకు ఎను ్యమరేటర్లు గృహాలను సందర్శిస్తారని ఆ సమయంలో ఎస్ఈ నంబర్ ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఇదేసమయంలో నమోదుచేసిన వివరాల్లో ఏవైనా తప్పులుంటే సరిచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సెన ్సస్ బాధ్యులు ఎస్ ఇశ్రాయేలు, సూపర్‌వైజర్ స్వర్ణలత, వాజిద్, శివశంకర్, రాజు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ పని తీరుపై సమీక్షా సమావేశం

నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: గత రెండు నెలలుగా నంద్యాల జిల్లాలో నిర్వహించిన ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంపై శనివారం జిల్లా అధనపు వైద్య ఆరగ్యశాఖ అధికారి డాక్టర్.శారదబాయి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతు ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు హాజరు కావాలని, ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో వివక్ష రహిత హెచ్ఐవి పరీక్షలు మరియు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. ఐ.సి.టి.సి. కేంద్రాల సిబ్బంది వారికి కేటాయించిన ప్రాథమిక మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సరిసడా హెచ్ఐవి పరీక్షా కిట్లు సరపరా చేయాలనిఆమె సూచించారు. ఏఆర్‌టి సిబ్బంది మరియు స్వచ్ఛంధ సంస్థల సిబ్బంది సమన్వయంతో గర్భవతులకు, మరియు హైరిస్కూ ఉన్న వారిని చరవాణి ద్వారా పాలలోఫ్ చేయాలని, క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలని, సకాలంలో వైరల్ లోడ్ పరీక్షలు ఇతర సేవలు అంధించాలని తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రాం ఏనేజర్ ఆలీహైదర్. ఏపి సాక్స్ సాంకేతిక నిపుణులు శశిధర్‌రెడ్డి, జిల్లా గణాంకాల సహాయకులు దేవి శంకర్‌గౌడ, ప్రివెన్స్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, ఏఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్.నైషీన్, స్వచ్ఛంద సంస్థల మేనేజర్లు పాల్గొన్నారు.

సమస్యలపై గ్రామ స్థాయిలో పోరాటానికి సిద్ధం కావాలి

ఆస్పరి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఎదుర్కోంటున్న సమస్యలపై పోరాటాలకు యువత సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ష్మన్న అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరయిన శ్రీరాములు మాట్లాడుతు జిల్లాలో పరిశ్రమలు, ఉపాధి లేక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కారిస్తామని చెప్పి అధకారంలోకి వచ్చాక హామీని గాలికి వదిలేస్తున్నారని ఆయన తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో పంటల పరిరక్షణ కోసం జింకల పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పి వాటిని విస్మరించి యువతను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దస్తగిరి, శేఖర్, సురేష్, నాగేష్, వీరేష్, ఉరంగప్ప పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే చెరువుల అభివృద్ధికి కృషి



దేవనకొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; నీటి నిల్వలు పెంచడానికి, రైతుల శ్రేయస్సు కోసం చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళికలో భాగంగా వర్షపునీరు సంగ్రహణ, చెరువులు, కుంటలు శుభ్రపరచడం మరియు రక్షణ అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కరివేముల చెరువును ఆమె పరిశీలించారు. చెరువు సమీపంలోని చౌడేశ్వరి ఆలయంలో పూజలునిర్వహించి గంగమ్మకు జలహారతి చేశారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, బండిగింజల రంగన్న, గిడ్డయ్యగౌడ్, ఆకుల వీరేష్, వెంకటస్వామిగౌడ్, మాజీ సర్పంచులు నాగరాజుగౌడ్, వెలమకూరు భాస్కర్, చిన్న రామప్ప, హనుమంతు, తెర్నెకల్, చిన్నరాముడు, నాగేష్ పాల్గొన్నారు.

మైపర్‌లో డివిస్ లేబరేటరీస్ ప్లేస్మెంట్ డ్రైవ్

కర్నూలు విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు సోమవారం డివిస్ ల్యాబ్ వారిచే ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను వినియోగించుకొని అవకాశాని ్న సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ అదిమూలపు సతీష్ కోరారు..

భూమికి రక్షణ కవచంగా పిఎండిఎస్ విధానం..

: పొడి నేలలో వేసే విత్తన కిట్లను రైతులకు అందజేత..

కోసిగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : పిఎండిఎస్ వేయడం వల్ల భూమికి రక్షణ కవచంగా పనిచేస్తుందని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు.. శనివారం కోసిగి మండలంలో పిఎండిఎస్ విత్తన కిట్లను రైతులకు అందజేసారు. ఆదోని ఆర్డీపిప్రతినిధులు గౌస్‌బాషా, ఎనోష్, హరి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసారు. వ్యవసాయాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ తొలకరి చినుకులు పడక ముందే సూర్యుని ఉష్ణోగ్రత నుండి భూమిని కాపాడే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్) విధానం భూమికి రక్షణ కవచంగా పనిచేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావాన్ని ఈవిధానం సమర్థవంతంగా ఎదుర్కొవటానికి ఈ పిఎండిఎస్ విధానం బాగా ఉపయోగ పడుతుందన్నారు.. ఈ విధానంలో 15 రకాల నూనె జాతి, గడ్డిజాతి, తీగజాతి విత్తనాలు ఉండటం వల్ల భూమిలోకలిసిన తరువాత సూక్ష్మజీవుల సంఖ్య బాగా పెరుగుతుందనన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఆదోని ఆర్డీపి సంస్థ రైతుల కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ఘనంగా జననేత వైకుంఠం శివప్రసాద్ జన్మదిన వేడుకలు

హొళగుంద, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ జన్మదిన వేడుకలను తెలుగు యువత హొళగుంద మండల అధ్యక్షులు బకాడి వీరేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తిప్పయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు బకాడి వీరేష్, సింగిల్ విండో డైరెక్టర్ కోనేరు దుర్గయ్య, వైకుంఠ యువసేన ల్యాబ్ గిరి, బూత్ ఇన్‌చార్జి వలిబాష, ఐ టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి వీరేంద్ర, అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్‌బాషా, జె.సురేష్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తరుణ్, యూనిట్ ఇన్‌చార్జి ఐకల్ మల్లి, కో క్లస్టర్ రారావి సిద్ధ తదితరుల సమక్షంలో హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, సీతల పానియాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు యువత మండల అధ్యక్షులు బకాడి వీరేష్ మాట్లాడుతూ వైకుంఠం దంపతుల స్ఫూర్తితోనే ఇటీవల విద్యార్థులకు పరీక్షా అట్టలను పంపిణీ చేశామన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను వైకుంఠం శివప్రసాద్ మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. వైద్యులు, వైద్య సిబ్బంది, కోగిలతోట శేషిరెడ్డి, చాకలి నాఏంద్ర, వాల్మీకి శీను, శివ ప్రకాష్ పాల్గొన్నారు.

మైనార్టీల సమస్యలకు పరిష్కారం దిశగా అడుగు

హొళగుంద, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తనయుడు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండీ ఫయాజ్‌ను హొళగుంద టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి బి.అబ్దుల్‌రహ్మాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముల్లా మోయిన్, అబ్దుల్ రహాన్‌లు ఫయాజ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హొళగుంద మండల మైనార్టీలకు సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను వారికి వినిపించారు. ప్రజా ప్రగతికి కట్టుబడి నిరంతరం పనిచేస్తున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ సూచనలు, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. హొళగుందలో ముస్లింల శ్మశాన వాటిక (ఖబర్ స్థాన్)కు ప్రహారీగోడ లేకపోవడంతో మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశామన్నారు. వెంటనే ప్రహారీగోడ నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే మైనార్టీల అభివృద్ధికి, మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

హొళగుంద, ఏప్రిల్ 18, ప్రభాతవార్త; మద్యం తాగి ప్రమాదకరంగా ప్రజలను గూడ్స్ వాహనాల్లో ఎక్కించుకుని వాహనం నడిపిన హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన షేక్షావలి అనే వ్యక్తికి వారం రోజులు జైలు శిక్ష విధిస్తూ ఆలూరు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ జడ్జి తీర్పునిచ్చినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ శనివారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా గూడ్స్ క్యారియర్ వాహనాల్లో ప్రజలను ఎక్కించుకుని ప్రమాదకరంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అలాంటి గూడ్స్ క్యారియర్ వాహనాలను చెక్క ప్లేట్లు అమర్చిప్రజలను ఎక్కువగా వాహనాల్ల తరలించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అకస్మిక తనిఖీ



రుద్రవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః మండల కేంద్రం రద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మండల స్పెషల్ ప్రత్యేక అధికారి అబ్దుల్ రహిమాన్ శనివారం అకస్మికంగా తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విదులు నిర్వహిస్తన్న డా.శ్రావణి, డా.శివమోహన్‌లు రోగుల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించి ప్రతిరోజు ఎంతమంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు, హాజరు మరియు వారి పనితీరును పర్యవేక్షించి సిబ్బంది ఎలా విధులకు హాజరవుతున్నారు అనేవిషయాలపై పరిశీలించారు. వైద్యాధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ఈనెల 20,21న రుద్రవరంలో పెద్దతల్లి దేవర సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వేసవిని దృష్టిలో వుంచుకొని వడదెబ్బ తదితర ఆరోగ్యసమస్యలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వైద్యాధికారుల, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కలిసికట్టుగా పోరాడుదాం..

కర్నూలు విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం, సమాజ అభివృద్ధి కాముకులందరు కలిసి కట్టుగా పనిచేయాలని మాధకద్రవ్యాలను అరికట్టి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం కృషిచేద్దామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి డి రామన్న పిలుపునిచ్చారు. శనివారం యాంటిడ్రగ్స్ ఫోరం ఆధ్వర్యంలో నగరంలోని స్టేడియంలో కరపత్రాల పంపిణీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. డివైఎఫ్ఐ రాష్ట కార్యదర్శి జి రామన్న, ప్రముఖ న్యాయవాది జయరాజ్, యాంటి డ్రగ్స్ ఫోరం కన్వీనర్ అబ్దుల్లా, కో కన్వీనర్ రంగప్ప కమిటీ సభ్యులు రాఘవేంద్ర, గురుశేఖర్, రాజేష్‌లు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రోజు రోజుకు వాడ వాడల వీధి వీధినా పాకుతూ పోతుందని అవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు మరింత నిఘా పెంచాలని కోరారు. రాజకీయ నాయకుల అండదండాలతో డ్రగ్స్, గంజాయి సప్లయి అవుతుందని అన్నిరాజకీయ పార్టీలు తమ పార్టీల్లో ఉన్న గంజాయి, డ్రగ్స్‌మాఫీయా ముఠాలను బహిస్కరించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో యాంటి డ్రగ్స్‌ఫోరం సభ్యులు ఉశేన్ బాష, ప్రకాష్, కిషన్‌రెడ్డి, అంజి, రాజా పాల్గొన్నారు.

నేరనియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్

పాములపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణే లక్ష్యంగా, ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు అపరేషన్ వజ్రపహారలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో పాణ్యం సర్కిల్ పరిధిలో సుగాలి మెట్ట, కోవెలకుంట్లసర్కిల్ పరిధిలో కంపమల్ల, బేతంచెర్ల టౌన్ నందు, పాములపాడు పోలీస్‌స్టే ్షన్ పరిధిలోని ఎర్రగూడూరు గ్రామం నందు అయా పోలీస్‌స్టేషన్ అధికారులు వారి సిబ్బంది శనివారం తెల్లవారుజాము నుండి కార్డెన్ సెర్చ్ అపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు ప్రజల రక్షణ వారిభద్రతకు పోలీసులు ఉన్నారన్న భరోసా కల్పించడం, ప్రతిచోట పోలీస్ నిఘా ఉంటుందన్నారు. అనుమానస్పద వ్యక్తులు, రౌడీషిటర్లు, నేర చరిత్ర గలవారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. రౌడీషిటర్లకు, నేరచరిత్ర గలవారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు సీసీ కెమెరాల ప్రాధాన్యత తదితర వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

04 page 18_04 page 18.qxd 18-04-2026 PM 10:31 Page 1

మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కల్పించండి

: లక్ష్యాల మేరకు రుణాలు అందించి జీవనోపాధి పెంపు

కర్నూలు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :

జిల్లాలో మహిళా సంఘాల ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు వివిధ పథకాల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్డిఏ, ఏపీఎంఐపి, మెప్మా, పరిశ్రమలు, హార్టికల్చర్ మరియు బ్యాంకు శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి, జీవనోపాధి అవకాశాలను విస్తరించాలని సూచించారు. "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమం కింద ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని, దీనిలో భాగంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపనపై దృష్టి సారించాలని పరిశ్రమల శాఖ, డిఆర్డిఏ, మెప్మా అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద జిల్లాకు కేటాయించిన 200 యూనిట్లను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన యూనిట్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే పీఎంఈజీపీ పథకం కింద మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసి యూనిట్ల స్థాపనకు సహకరించాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సర్కులర్ ఎకానమీ విధానంలో వ్యర్థాల రీసైక్లింగ్‌కు సంబంధించిన 200 యూనిట్లను ఆరు నెలల్లోపు ఏర్పాటు చేయాలని తెలిపారు. హార్టికల్చర్, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖలతో అనుసంధానం చేసుకుని పాడి పశువులు, గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి రంగాల్లో మహిళలకు రుణాలు అందించాలని, ఈ రంగాల ద్వారా స్థిరమైన ఆదాయ వనరులు కల్పించాలని సూచించారు. ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను సాధించినప్పటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టాలని సూచించారు. స్త్రీనిధి, ఉన్నతి పథకాల కింద కూడా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఏపీఎంఐపి పీడీ, ఫుడ్ ప్రాసెసింగ్ ఈడీ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఎడీ రాజకృష్ణారెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి అశోక్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో.. ఎక్కువ ఉపాధి అవకాశాలు

: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

విద్యార్థులు రెగ్యులర్ విద్యతో కాకుండా, సాంకేతిక విద్యను అభ్యసించడం ద్వారా ఎక్కువ ఉపాధి అవకాశాలను పొందవచ్చు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక సి క్యాంప్ సెంటర్ నందు ఉన్న టీజీవి కళాక్షేత్రంలో విద్యా అకాడమీ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రెగ్యులర్ విద్యా విధానంలో కాంపిటీషన్ ఎక్కువగా ఉంటుందన్నారు. సాంకేతిక విద్యా రంగంలో నైపుణ్యత మెరుగుపరుచుకుంటే ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. పదవ తరగతి తర్వాత ప్రతి ఒక్కరు ఇంటర్ తద్వారా ఇంజనీరింగ్ మెడిసిన్ వైపు ఆలోచిస్తారని అది అందరికీ సాధ్యమయ్యే పని కాదన్నారు. ఎవరికివారు తమ తమ సామర్థ్యాన్ని బట్టి పాలిటెక్నిక్, నర్సింగ్, ఐటిఐ వంటి సాంకేతిక రంగాలను ఎంచుకుంటే చదివిన తర్వాత నిరుద్యోగిగా ఉండవలసిన అవసరం ఉండదు అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు కూడా పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని టీజీ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులందరూ ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, విద్య అకాడమీ డైరెక్టర్ లు కొనేటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరమ్మ, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, రిటైర్డ్ ఆర్టీవో కోనేటి చంద్రబాబు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ కొట్టే చిన్నయ్య, రిటైర్డ్ ఏఎస్పి రామ్ నాథ్, చింతలపల్లి రామకృష్ణ, ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నీరు జీవనాధారాన్ని సంరక్షణ చేయడం ప్రతి ఒక్కరు బాధ్యత

డోన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

డోన్ మండల పరిధిలోని యాపదిన్నె గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారము డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి యాపదిన్నె గ్రామాన్ని సందర్శించి వాటర్ పాజిటివ్ ఆంధ్ర దిమ్మ తో జలధర జల హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నీటి వనరులకు జల హారతి నిర్వహించబడింది నీరు జీవనాధారం కావడంతో దాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు జరాలను సంరక్షించడం వర్షపు నీటిని నిల్వ చేయడం చెరువులు కాలువలను పరిరక్షించడం ద్వారా నీటి సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు అదేవిధంగా వర్షపు నీటిని పరిరక్షించడం ద్వారా చెరువులు కాలువలను పరిరక్షించడం ద్వారా నీటి సమస్యలు తగ్గించవచ్చని పేర్కొన్నారు అలాగే కార్యక్రమం ద్వారా గ్రామాలలో పరిశుభ్రత పెంపొందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు గ్రామ ప్రజల లు యువత మహిళా సంఘాలు కలిసి పని చేస్తే గ్రామ అభివృద్ధి వేగవంత అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అదేవిధంగా చెరువుల ప్రక్షాళన మరియు పునరుద్ధరనకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అని తెలిపారు ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనాయన పల్లి శ్రీనివాస్ యాదవ్ దేవరబండ వెంకటనారాయణ గౌడ్ యాపదిన్నె రంగన్న యాపదిన్నె శ్రీనివాసులు తదితర పాల్గొన్నారు

ఇంటర్ లో.. సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల ప్రతిభ

: అభినందించిన సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక

: ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 83 ఉత్తీర్ణత

కర్నూలు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :

సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటూ ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఈ సంవత్సరం మంచి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థినిలు మంచి మార్కులు సాధించారు. వారిని సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి బి రాధిక అభినందించారు. ఈ మేరకు కర్నూలు నగరంలోని జి సి హెచ్ నెంబర్ వన్ హాస్టల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలను ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు కల్పించడంలో తాము ముందున్నామని, విద్యార్థినులు ఉన్నత శిఖరాలు అందుకునేలాగా వారిని తీర్చుదిగుతున్నామని వివరించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు సాధించిన ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఈ ఫలితాలు రావటానికి తమ సోషల్ వెల్ఫేర్ విభాగంలోని అధికారులు చాలా బాగా పనిచేశారని అభినందించారు. ఇదే విధమైన ఫలితాలు భవిష్యత్తులో కూడా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని వసతి గృహాల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చారు. మొత్తం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ద్వితీయ సంవత్సరంలో 228 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 190 మంది ఉత్తీర్ణులై 83.33 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. మొదటి సంవత్సరంలో 385 మంది విద్యార్థుల్లో 205 మంది ఉత్తీర్ణులై 53.24 శాతం ఫలితాన్ని సాధించారు. బైపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో టి. గీత 955/1000 మార్కులతో (95.5), యు. నాగ జ్యోతి స్వరూప 929/1000 (92.9) మార్కులతో ప్రతిభ కనబర్చారు. వోకేషనల్ విభాగంలో ఎం. రాజు 960/1000 (96), ఎన్. లక్ష్మీ దేవి 957/1000 (95.7), జె. అంజలి 941/1000 (94.1) మార్కులతో ముందంజలో నిలిచారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో కుంభం జ్యోతి 447/460 (97.1), బోయ కుసుమ లక్ష్మి 438/460 (95.2) మార్కులతో మెరిట్ జాబితాలో స్థానం సంపాదించారు. బైపీసీ మొదటి సంవత్సరంలో హర్షిత 393/440 (89.3) మార్కులతో ప్రతిభ చూపగా, ఇతర విద్యార్థులు కూడా గణనీయమైన మార్కులు సాధించారు. కళాశాలల వారీగా కూడా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం గమనార్హం. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులు అనేక విభాగాల్లో టాప్ స్థానాలను దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. కర్నూలు నగరంలోని సోషల్ వెల్ఫేర్ కాలేజ్ హాస్టల్ నెంబర్ వన్ లో ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో ఎక్కువమంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

చిన్న తుంబలం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ..!

: పరిశుభ్రత, జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి

పెద్దకడబూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో శనివారం నిర్వహించారు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతిని నరవ రమాకాంత్ రెడ్డి బసలదొడ్డి ఈరన్న హాజరై ఎన్ఆర్ఈజీఎస్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రతతో నే గ్రామాలు అభివృద్ధి చెందాయని అలాగే జల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయని నీటి కొరత ఉండదన్నారు రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన వందరోజుల ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు చెరువులు పూడికతీత కాలువలో శుభ్రత తదితర కార్యక్రమాలు చేపట్టి నీటిని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జెఇ సంజీవ్ ఏపీవో చంద్రశేఖర్ ఖాదర్ బాషా పెద్దకడబూరు చిన్న తుంబలం సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ మండల కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ 10 తులాల బంగారు నగలు స్వాధీనం

బనగానపల్లె, ఏప్రిల్ 18

ప్రభాతవార్త :

పగటి పూట తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను బనగానపల్లె పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన పీట్ల గంగాధర్ (31)ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి సుమారు 10 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. డోన్ డీఎస్పీ పి. శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, గత నవంబర్ 3న బనగానపల్లె పట్టణంలోని ఓం శాంతి నగర్‌లో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు దూదేకుల నాగరాజు ఇంట్లో పగటి పూట తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితుడు, సుమారు 20 తులాల బంగారు నగలను అపహరించాడు. నిందితుడిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు 60 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మిగిలిన మరో 10 తులాల బంగారు నగలను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్ష పడేలా చర్యలు కొనసాగిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించిన బనగానపల్లె సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డి మరియు వారి సిబ్బందిని, అలాగే నిందితుడిని పట్టుకోవడంలో సహకరించిన కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్, వారి క్రైమ్ పార్టీని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శోన్ అభినందించారు.

అమడగుంట్ల పోచమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్

కోడుమూరు,ఏప్రిల్ 18,

ప్రభాతవార్త ఃి

కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామ పోచమ్మ చెరువును శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జలధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా ఇక్కడున్న చెరువును అభివృద్ధి చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా చెరువు అభివృద్ధికి మంజూరైన 9.95 లక్షల రూపాయలతో చేపట్టే పనులకు కలెక్టర్ భూమి పూజ చేశారు. అనంతరం ఈ పనులను ఉపాధి హామీ పథకం కింద కూలీలతో చేపట్టే పనులకు గ్రామం నుంచి భారీగా కూలీలు వచ్చారు. వీరితో కలెక్టర్ మాట్లాడారు. చెరువుల అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అందుకే ఇక్కడున్న చెరువులో పూడిక తీత,జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేస్తామన్నారు. చెరువుల నుంచి తీసిన మట్టిని రైతులు ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోవచ్చన్నారు. అంతే గాక ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ భాద్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద పనులు చేపట్టే కూలీలు ప్రతి రోజు రెండు సార్లు షేష్ యాప్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ బాలచంద్రారెడ్డి,డి.ఇ సుబ్బారెడ్డి,కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు,తాహశీల్దార్ నాగరాజు,ద్వామా పి.డి నరసింహారెడ్డి,పిఆర్ డి.ఇ కరెన్న తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ పూడిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

వెలుగోడు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:

స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న నీటి5 వనరుల సంరక్షణ, పునరుద్ధరణ పనులలో భాగంగా శ్రీనివాసరెడ్డి పొలం నుండి5 మంచినీటి వాగుకు వెళ్ళు పంట కాలువ పూడికతీత పనులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రమికులకు ఒక్కొక్కరికి ఒక రోజుకు ఎంత కూలి వస్తుందో అడిగి తెలుసు కున్నారు. శ్రమికుల కష్టానికి తగ్గ వేతనం పడేలా చూడాలని అధికా రులకు తెలిపారు. ప్రజా ప్రతినిధులతో, అధికారులతో, శ్రమికులతో సామాజిక నీటి వనరుల సంరక్షణ స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం, సింగిల్ విండో అధ్యక్షులు మాండ్ల శివశంకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మొమిన్ రసూల్, అబ్దుల్లాపురం భాష, డాక్టర్. జాకీర్‌హుస్సేన్, శీలం వీరభద్రుడు, సయ్యద్, మండల ప్రత్యేక అధికారి నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులుగౌడ్ ఎంపిడివో మధసూధన్‌రెడ్డి, ఈఒఆర్డీ మురారి, ఏవో స్వాతి, ఏపివో నాగజ్యోతి, ఈవో నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనువాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజల బాగస్వామ్యం కీలకం

నంద్యాల,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి :

స్వచ్ఛఅంధ్రా స్వర్ణఅంధ్రా కార్యక్రమము విజయవంతము కావాలంటే ప్రజల బాగస్వామ్యం అత్యంత అవసరమని జిల్లా కలెక్టరు రాజకుమారి పేర్కొన్నారు. శనివారము నంద్యాల పట్టణంలోని పొన్నాపురము కాలనీలో నిర్వహించిన స్వర్ణఅంధ్రా, స్వచ్ఛఅంధ్రా కార్యక్రమములో కలెక్టరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము లో మున్సపల్ కమీషనరు బండిశేషన్న సంబందిత శాఖల అదికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లా డుతూ స్వర్ణఅంధ్ర స్వచ్ఛఅంధ్రా కార్యక్రమానినఇన గత ఏడాది జనవరిలో ప్రారంబంచి ప్రతి మూడవ శనివారము ప్రత్యేక థీమ్‌తో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమము ద్వారా పరిశుభ్రతతో పాటు అరోగ్యకరమైన అహ్లాద కరమైన వాతావరణము సృష్టించడము లక్షయమ న్నారు. అందరూ చెత్తను నిర్దేశిత ప్రపదేశాల్లో వేయాలని కోరారు. అదిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని జలదార జలమారతి కార్యక్రమాన్నిసమర్థవంతముగా అమలు చేస్తూ భవిషత్తుతరాలకు నీటి వనరులను సంరక్షించడము రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యలక్ష్యమని తెలిపారుఏప్రిల్ 6న ప్రారాంబించిన ఈకార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం అదేశించిందన్నారు. జిల్లాఓ వాగులు వంకలు పూడికతో నిండి పోవడము వల్ల నీటి ప్రవాహం అడందకులు ఎదుర్కొంటున్నాయని రెండు నెలల్లో వాటినిశుబ్రతపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ముఖ్యంగా పట్టణములో శామకాలువలో చెత్త పేరుకునిపోవడము వల్ల డ్రైనేజి సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు.ప్రజలు కాలువలో చెత్తనే వేయకుండా సహకరించాలని కోరారుపట్టణ పరిశుబ్రతను మెరుగువరచేందుకు సుమారు 130మంది అర్‌పియస్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణతో పాటు వ్యర్థిలవర్గీకరణ పై అవగాహణ కల్పిస్తున్నారని తెలిపారు. తడి చెత్తను కంపోస్టేగా మార్చడము పొడి చెత్తనె వేరుగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ప్రమాదకర వ్యర్థాలను మాత్రం తప్పనిసరిగా సంబందిత సిబ్బందికి అప్పగించాలని స్పష్టం చేశారు,.

అరికేర గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఆలూరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:

నియోజవకవర్గంలోని ఆలూరు మండలం అరికేర గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని వంట గదులను, ఆహారాన్ని పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు వంట చేయడం కూడా మానేశారని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్తానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంతో పవిత్రమైన పాఠశాలలో కూడా విద్యార్థుల గదులలో మందు సీసాలు, సిగరెట్లు కనిపిస్తున్నాయని, ఇక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులకు కూటమి నాయకుల అండదండలు ఉన్నాయని దీంతో పాఠశాలను గాలికి వదిలివేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. గ్రామాలలో ఎక్కడ చూచిన మద్యం ఏరులై పారుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తు వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయుల మీద సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు తెలిపారు. పాఠశాలలో పరిస్థితి మారేంత వరకు 15 రోజులకు ఒకసారి తనిఖీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, బాస్కర్‌నాయుడు, హరికేరి వెంకటేశ్వర్లు, కొట్టాల రాజు, విద్యార్థి విభాగం నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై.. ప్రతిపక్షాలు కుట్ర

డోన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

భారతదేశ చరిత్రలో చీకటి దినం మహిళా హక్కులపై ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు కొత్త కాపు ఏం సుందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి నాయకుల అసలు రంగు బయటపడిందని అన్నారు అదేవిధంగా మహిళ ల పట్ల మీ వైఖరి చూస్తుంటే మీది ఇండియా కూటమి కాదు ఒక మహిళ వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతుందని తెలిపారు దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం సమంజసం కాదు అన్నారు కాంగ్రెస్ వారు అడ్డుకుంటున్నది బిల్లును కాదు ఆడబిడ్డల ఆత్మగౌరాన్ని అని విమర్శించారు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రతి కుంటి సాకుకు ప్రతి ప్రశ్నకు నిండు సభలో అత్యంత స్పష్టతతో హోం శాఖ మంత్రి అమిత్ షా గారు సమాధానం చెప్పినప్పటికీ కేవలం రాజకీయ లబ్ధి కోసం బిల్లును అడ్డుకోవడం చూస్తుంటే కాంగ్రెస్ నిజస్వరూపం మరోసారి బయటపడిందని అన్నారు కాంగ్రెస్ కూటమి నాయకులకు 2029 ఎన్నికల్లో దేశంలోని ప్రతి ఆడబిడ్డ తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు

సొంత పార్టీలో విభేదాలు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీలో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు పనితీరుపై సొంత పార్టీ నేతలే బహిరంగంగా నిరసన వ్యక్తం చేశారు. కర్నూలు నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జిలాన్ భాషా, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. డీసీసీ అధ్యక్షుడు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.పార్టీని ఐక్యంగా నడపడంలో క్రాంతి నాయుడు విఫలమయ్యారని, ఈ విధానం కొనసాగితే పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే డీసీసీ అధ్యక్షుడిని పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామం జిల్లా కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తుంది.